చర్య మానివేస్తే అతని వ్యవహారం మళ్లీఆలోచిస్తామని కబురంపారు. ఆతడు చాల మర్యాదగా తనతోపాటు ఉద్యోగం చేసినవారికి న్యాయంగా వచ్చే పింఛను తన పని తొలిగించిన తేదీ లగాయతూ తనకు కూడా మంజూరు చేసేవరకు తన చర్య విరమించనని మళ్లీ కబురంపాడు. డైరెక్టర్లున్నూ వారి చైర్మెనుగారున్నూ బింకాలు మానివేసి స్మాడ్ గ్రాసు కోరికలను వెల్లడిచేస్తూ తీర్మానాలు చేశారు. అంతట ఆ మర్నాడు స్మాడ్ గ్రాసు మంచి కొత్త సూటు దొరటోపీవేసుకొని జోడు గుర్రాలబండి యెక్కి* డైరెక్టర్ల కోర్టువారికి వందనా లర్పించడానికి వచ్చి అయ్యా ఇప్పుడు మీరు నా ఆదాయం సాలుకు ౫ వేల పౌనులు అయ్యేటట్టు చేసినారని అన్నాడట! ఈ మాట వినేటప్పటికి వాళ్లందరూ తెల్లపోయారు ఈ దృశ్యం సరిగావర్ణించడానికి ఎవరితరము?

స్మాడ్ గ్రాసు చిలక సరస్సు దగ్గర రుచి మరగిన సౌఖ్యాల నన్నిటినీ మళ్లీ స్వేచ్ఛగా అనుభవించడానికి మళ్లీ అతనికి అవకాశం కలిగింది? అతడు మళ్లీ తలయెత్తాడు.

ఇప్పటిలాగే ఆ రోజులలో షోకీళ్లా లందరూ నివసించే మేఫెయిరులో చెస్టరు ఫీల్డువీధిలో ఒకదివ్య భవనాన్ని ఇతడు తీసుకున్నాడు. దానిని చక్కగా అలంకరించాడు. కొన్నాళ్లు అయ్యేటప్పటికి ఉద్యోగ రీత్యా అతనికి లటుస్థించినలోటు పాటులు అందరూ మరిచిపోయారో. లేక ఇలాంటిలోపాలు అందరికీ వుంటాయని సరిపెట్టుకున్నారో. కాని అందరూ అతనిని మర్యాదచేసేవారు. తన కాలంలో ఇండియానుండి వచ్చిన ప్రముఖులైన వారిలో ఒకడైనాడు. ఇలాగు అతడు నలుగురిలో గౌరవంగా వుంటూ ౧౮౨౪లో ఒరియంటల్ క్లబ్బు స్థాపించడానికి కారకుడైనాడు. దానిలో ఇండియాలో గవర్నర్లుగాను సేనానులుగాను పనిచేసిన డ్యూక్ ఆఫ్ వెల్లింగ్టన్, విలియం బెంటింకు. సర్ జాన్ మాల్కలం సర్ థామస్ హిస్లప్ మొదలగువారు ఇతనితోపాటు సభికులైనారు. ఇతడు మెరైన్ సొసైటీలో ౧౫ సంవత్సరాలు సభికుడుగా వుండినాడు. విమెన్సు ఆస్పిటలుకుకూడా ఇతడు పోషకుడుగా వుండినాడు ఇలాగు లండనులో పేరెన్నికపొందిన వారిలో ఒకడుగా నుంటూ ఇతడు ౧౮౩౪-వ సంవత్సరం ఆగస్టునెల ౨౯-వ తేదిన దివంగతుడైనాడు. చనిపోవడానికి మూడేండ్ల క్రిందనే ఒకవిల్లు వ్రాశాడు. ఇతడు రసెల్ అనేవితంతుపుత్రియొక్క పెళ్లిగాని పెద్దకుమార్తె ఎలిజాకు ఒకలక్ష ౭౫ వేలపౌనులు చెంద చేసెనన్నీ, దీనికి కారణం ఆమెతండ్రి తన పట్ల దయగా వుండడమే ననిన్నీ జంటిల్మెన్సు మాగజీనులో ప్రకటించారు. కాని ఇది సరికాదనిన్నీ, ఆవిల్లు తాను చూచితిననిన్నీ ఇండియాలో చిలకసరస్సుతీరం దగ్గర తనకువున్న ఇంటినీ, భూమినీ తనస్నేహితుడైన ఫౌండ్లింగు ఆసుపత్రిలోవున్న గేబ్రిలుగిల్బర్టుకు చెంద చేసినాడనిన్నీ, తన స్నేహితులకూ స్నేహితురాండ్రకూ యీక్రింది విధంగా చెంద చేసెననీ ఛార్లెస్ లాసేక్ గారూ మెమొరీస్ ఆఫ్ మద్రాస్ ( **Memories of Madras**) అని తాను రచించిన పుస్తకంలో వ్రాశారు. చూడుడు పుటలు ౧౯౧-౨౦౪. స్మాడ్ గ్రాసు వ్రాసిన మరణశాసనము ప్రకారము అతడు చెందచేసిన ఆస్తిచాలా వున్నది:—

అప్పర్ గిల్డు స్ట్రీటు ఫౌండ్లింగ్ ఆస్పిటలులో గేబ్రేల్ గిల్బెటుకు, రంభలో చిలక సరస్సుఒడ్డున వున్న ఇల్లు, భూమి, గడచిన ౩౦ సం॥లనుంచి ఖాళీగావుండి కంపెనీవారి తాలూకూ ౨౫౦౦ పౌనుల బాండుకింద వుంటూవున్న దానిని ఇచ్చినాడు.

పౌ. ౪౦౦౦-౦-౦. ఎలిజారస్సెల్ నూ, గిల్బెటును, హ్యూ ఎడ్వర్డ్సును, మేజర్ జాన్ స్మిత్తును ఎగ్జిక్యూ

---

*ఈకథ కొన్ని సంవత్సరాలకిందట పయొనీరుపత్రిక వ్రాసింది. బెయిలీగారు కూడా మళ్లీ వ్రాశారు. అతడు నాలుగు గుర్రాల బండిలో వెళ్లాడని పాఠాంతరము.

